ప్రజాశక్తి

మంగళవారం 26 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఆ ప్రళయానికి 19 ఏళ్లు

- నేటికీ వీడని చేదు జ్ఞాపకాలు
- మత్స్యకారులు ఎప్పటికీ మరిచిపోని ఆ రాకాసి అలలు..

బింగినపల్లి సునామీ కాలనీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

2004 డిసెంబర్ 26వ తేదీ ఉదయం 8 గంటల సమయం.. ఎప్పుడూ చూసే సముద్రమే.. కానీ ఆ రోజు కొత్తగా..భయంకరంగా తీర ప్రాంతంపై విరుచుకుపడింది. ఎప్పుడూ చూడని రాకాసి అలలు ఆకాశాన్నంటేలా.. ఎగసిపడ్డాయి. ఆ ప్రళయం ధాటికి భారీ ప్రాణనష్టంతో పాటు ఆస్తి నష్టం సంభవించింది. ఆ ప్రళయం నాడు బతికి బయటపడ్డ వాళ్లు డిసెంబర్ 26 అంటేనే ఉలిక్కిపడుతున్నారు. ఆ ప్రళయం వచ్చి నేటికి 19 ఏళ్లయింది. ఈ సందర్భంగా సునామీ జ్ఞాపకాలపై ప్రత్యేక కథనం..

శింగరాయకొండ మండలంలోని పాకల ఊళ్లపాలెం గ్రామాల్లో మత్స్యకారులను సునామీ అతలాకుతలం చేసేసింది. కందుకూరు నుంచి ఆదివారం నాడు (డిసెంబర్ 26) సరదాగా సముద్ర తీరానికి వచ్చిన నలుగురు ముస్లిం కుటుంబసభ్యులను లాక్కొని పోయింది. ఊళ్ల పాలెం గ్రామంలో ఉప్పు కొటారు పనులకు వెళ్లిన గొల్లపోతు గోపాల్‌కి భోజనం ఎత్తుకొని పోయిన కూతుళ్లను రాకాసి అలలు మింగేశాయి. శింగరాయకొండ మండలంలోనే తొమ్మిది మంది రాకాసి అలల తాకిడికి మరణించారు. మత్స్యకారులతో పాటు గిరిజనులకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. రూ.కోట్ల విలువైన ఉప్పు కొట్టుకుపోయింది. ఊళ్లపాలెం సముద్రతీరం ఒడ్డున బోట్లు, వలలు వేసుకునేందుకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో కట్టిన భవనం, గోడలు సునామీ ధాటికి కూలిపోయి ఇసుకలో కుంగిపోయి.. నేటికీ అలాగే ఉంది. ఊళ్లపాలెం గ్రామంలోని మత్స్యకారులు సునామీ గుర్తుగా ఆ భవనాన్ని అలాగే ఉంచుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఊళ్లపాలెం గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. ఆ తర్వాత ప్రభుత్వం, అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి బాధితులను ఆదుకున్నారు. బింగినపల్లి గ్రామంలో ఉన్న ఎస్టీలకు హైదరాబాద్ ▶ 2లో

ఊళ్ల పాలెంలో సునామీ అప్పుడు కూలిపోయిన భవనం

పండగ పూటా..ఇదేం ఖర్మ

- బాపట్లలో తలలు పట్టుకొని అంగన్‌వాడీల నిరసన
- ఒంగోలులో శిబిరంలోనే వంట చేసి.. నిరసన

దీక్షా శిబిరంలో తల పట్టుకుంటున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-బాపట్ల, ఒంగోలు బ్యూరో

'పండగ పూటా ఇదేం ఖర్మ' అంటూ.. 14 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు బాపట్లలో సోమవారం తల పట్టుకొని రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఒంగోలులో అంగన్‌వాడీలు శిబిరంలోనే వంట చేసి.. నిరసన తెలిపారు. గిద్దలూరులో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు.

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరింది. కేంద్రాల్లో అన్ని కార్యకలాపాలూ స్తంభించినా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం చలనం లేకుండా ఉంది. కనీసం అంగన్‌వాడీల సమస్యలపై స్పందన లేదు. పిలిచి చర్చలు జరపాలనే యోచన కూడా ప్రభుత్వానికి కనిపించడం లేదు. సోమవారం నాడు జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు దీక్షల్లోనే ఉన్నారు. మూడు రోజులుగా కార్యాలయాల వద్ద దీక్షలు చేపట్టారు. అక్కడే వంటావార్పులతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

బార్ అసోసియేషన్ మద్దతు

బాపట్ల: సమాజంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమూల్యమైన సేవలందిస్తున్న అంగన్వాడీల సమస్యల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మె లో భాగంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలకు సోమవారం సంఘీభావం తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీనియర్ న్యాయవాదులు కె. వీరశేఖరరావు, పూట్ల రామారావు కోరారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, భోగిరెడ్డి తిరుమలరెడ్డి, శరత్ సంఘీభావం తెలిపారు.

– పండగ పూట ఇదేం కర్మ అని అంగన్వాడీలు సోమవారం తల పట్టుకొని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో క్రిస్మస్ పండుగను జరుపుకోనే అవకాశాన్ని కూడా ▶ 2లో

గిద్దలూరులో చెవిలో పూలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఒంగోలులో దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న అంద్రా మాల్యాద్రి

మంచినీళ్లతో సహా

నేటి నుంచి మున్సిపల్ సేవలు బంద్

- సిఎం హామీ అమలు కోసం.. కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె
- స్తంభించిపోనున్న అన్ని కార్యకలాపాలు..
- సమ్మెలోకి 2 వేల మంది..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీ అమలు కోసం ఇప్పుడు మున్సిపల్ కాంటాక్టు ఉద్యోగులు నేటి నుంచీ సమ్మెలోకి వెళుతున్నారు. అంగన్‌వాడీల మాదిరిగానే వీళ్లూ సిఎం హామీ అమలుకాని జాబితాలో చేరారు. ఐదేళ్లూ ఎన్నో రకాలుగా శాంతియుతంగా ఆందోళనలు చేపట్టినా రాష్ట్రప్రభుత్వం స్పందించలేదు. వీళ్లకు ఇచ్చిన హామీ అమలు చేయలేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. వీళ్లంతా ఇప్పుడు జిల్లాలో రెండు వేల మందికిపైగా ఉన్నారు. ఒంగోలు కార్పొరేషన్, మార్కాపురం మున్సిపాల్టీ, చీమకుర్తి, దర్శి, కనిగిరి, గిద్దలూరు నగర పంచాయతీల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగం, వాటర్ వర్క్స్, పార్కుల నిర్వహణ, వీధిలైట్ల నిర్వహణ, శానిటేషన్ కంప్యూటర్ ఆపరేటర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు తదితర విభాగాల్లో వీళ్లంతా కాంట్రాక్టు పద్ధతిలో ఔట్‌సోర్సింగ్ సంస్థల ద్వారా పనిచేస్తున్నారు. చాలా కాలంగా పనిచేస్తున్నా.. వీళ్లకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా సౌకర్యాలు, వేతనాలు, అలవెన్సులు లేవు. దీంతో వీళ్ల పోరాటం గుర్తించి అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు తాను అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సిఎం అయ్యి ఐదేళ్లవుతున్నా.. ఇప్పటికీ అమలుకాలేదు. ఇప్పుడు వీళ్లంతా పర్మి నెంట్ చేయాలనే ఏకైక డిమాండుతో సమ్మెలోకి పోతున్నారు. చెత్త వాహనాలు నడిపేవారికి కనీసవేతనం రూ.18,500 ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం వారికి రూ.12 వేలు ఇస్తున్నారు. ఈ వేతనంతో జీవనం సాగించడం సాధ్యమేనా? రోజుకు జిల్లాలో నగరాల్లో 500 టన్నుల చెత్త వస్తోంది. దీన్నంతా ఆటోల ద్వారా బయటకు తరలించి వార్డులను శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం అడుగుతున్నారు. ఎన్నిసార్లు ఆందోళనలు చేసినా ఫలితం లేదు. దీంతో ఉద్యోగులు అనివార్యంగా సమ్మెలోకి పోతున్నారు. మంచినీటి సరఫరాతో పాటు చెత్త సేకరణ అన్నీ కార్యకలాపాలు ఆగిపోనున్నాయి. సోమవారం నుంచీ వార్డుల్లోకి ఎవరూ వచ్చే ▶ 2లో

నేటి నుంచి మున్సిపల్ సేవలు బంద్

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వాళ్ల సమస్యలు పరిష్కారం చేయకుంటే పట్టణాలు కంపుకొడతాయి. తాగునీటి కోసం జనం తీవ్ర ఇబ్బందులు పడతారు. అంగన్‌వాడీల పట్ల ఉన్నట్లే.. ఉంటే జనం ఉన్నతాధికారులపైకి, పాలకపక్ష నేతలపైకి తిరగబడటం ఖాయం. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనే ఏకైక డిమాండ్‌తోనే సమ్మెలోకి పోతున్నట్లు మున్సిపల్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బరాయుడు, కె.శ్రీనివాసరావు తెలిపారు.

పండగ పూటా..ఇదేం ఖర్మ

(మొదటిపేజీ తరువాయి)

అంగన్వాడీలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దూరం చేశారని బాపట్ల నియోజకవర్గ అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు శైల శ్రీ అన్నారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం..

ఒంగోలు సబర్బన్: అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే లబ్ధిదారులందరినీ ఐక్య పరిచి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి హెచ్చరించారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద మూడో రోజు రిలే దీక్షలు సోమవారం కొనసాగాయి. సిఐటియు ఒంగోలు నగర అధ్యక్షులు సిహెచ్ రాంబాబు దీక్షను ప్రారంభించి.. మాట్లాడారు. అండ్రా మాల్యాద్రి దీక్షలకు సంఘీభావం తెలిపి.. మాట్లాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ఆధ్వర్యంలో దీక్షా శిబిరం వద్దే వంట చేసి.. నిరసన తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, సిఐటియు నగర్ కార్యదర్శి టి.మహేష్, నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, ఎస్డి హుస్సేన్, యూనియన్ నాయకులు కే ప్రశాంతి, కె.వి సుబ్బమ్మ, పద్మ, శేషమ్మ, నిర్మల, నాగేంద్రం, కె.శ్రీదేవి పాల్గొన్నారు.

ఆ ప్రళయానికి 19 ఏళ్లు

(మొదటిపేజీ తరువాయి)

రియల్‌ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో గహాల నిర్మాణం చేసి కాలనీని ప్రారంభించారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు, సిపిఎం అప్పటి రాజ్యసభ సభ్యులు పి.మధు కూడా ఊళ్లపాలెంను సందర్శించి.. మత్స్యకారులకు అండగా నిలిచారు. నిత్యం సముద్రంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకారులు ఎన్నో తుపానులను చూశారు. కానీ సునామీ పేరంటే మాత్రం హడలిపోతున్నారు.

'సునామీ'కి అబ్బాయి పుట్టాడు....

శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీ పరిధిలోని చెల్లెమ్మ గారి పట్టపాలెంలో సునామీ వచ్చిన రోజునే పుట్టిన ఓ బాలికకు తల్లిదండ్రులు 'సునామీ' అని పేరు పెట్టారు. ఈ బాలిక తండ్రి 1980లో వచ్చిన భారీ గాలివాన సమయంలో పుట్టడంతో ఆయనకు 'గాలి వాన' అని పేరు పెట్టడం గమనార్హం. 2004 డిసెంబర్ 26న జన్మించిన సునామీకి పెళ్లయ్యి.. ప్రస్తుతం ఓ అబ్బాయికి కూడా జన్మనిచ్చింది.

అనాథలకు ఆహారం అందజేత

ప్రజాశక్తి - కనిగిరి

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కనిగిరికి చెందిన గాడ్స్‌వే మిషన్ వ్యవస్థాపకులు చల్లా మల్లికార్జునరావు తెలిపారు. రోడ్ల వెంబడి నివసిస్తున్న అనాథలు, మతిస్థిమితం లేని వారికి సోమవారం ఆహారం, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి సాయం చేయడం మానవ ధర్మమని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిస్సహాయులకు తమ వంతు సహకారం అందించాలన్నారు. మానవ సేవ మాధవ సేవతో సమానమని తెలిపారు. అనాథల పట్ల ఆదరణ చూపాలన్నారు.

చిరస్మరణీయులు పోతుల చెంచయ్య

ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

విలువలతో కూడిన రాజకీయాలతో ప్రజాసేవే పరమావధిగా జీవించిన స్వర్గీయ పోతుల చెంచయ్య చిరస్మరణీయులని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికొనియాడారు. మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు తండ్రి పోతుల చెంచయ్య వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తొలుత పోతుల రామారావు స్వగృహం వద్ద చెంచయ్య చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పురం సెంటర్, బస్టాప్ సెంటర్, జమ్ములపాలెం, కాకుటూరు వారిపాలెం గ్రామాలలోని చెంచయ్య విగ్రహాలకు నివాళ లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పోతుల కుటుంబం అంటే తనకు ఎంతో ఇష్టమని, చెంచయ్య అంటే మరింత ప్రేమ ఉన్నందువల్లే ప్రతి ఏటా ఇదే రోజు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతున్నట్లు తెలిపారు. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కాకుటూరువారిపాలెంలో పోతుల చెంచయ్య విగ్రహానికి నివాళ

పారిశుధ్య కార్మికులు నిత్యావసరాలు అందజేస్తున్న ఎంపీ మాగుంట

లర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం టంగుటూరు పంచాయతీ పారిశధ్య కార్మికులు నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, పోతుల రామారావు సోదరులు పోతుల కష్టారావు, పోతుల నరసింహారావు, రాజేంద్రప్రసాద్, కసుకుర్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రానికి తీరని నష్టం

బేస్తవారిపేట : జగన్ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయినట్లు ఎఐసిసి సభ్యులు, కాంగ్రెస్ తమిళనాడు రాష్ట్ర ఇన్‌ఛార్జి డాక్టర్ సిరివెళ్ల జాన్ ప్రసాద్ తెలిపారు. బేస్తవారిపేటలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జాన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జాన్ ప్రసాద్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అధికార కాంక్షతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను గాడి తప్పించారన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో తీవ్ర కరువు కాటకాలు వెంటాడుతున్న ఒక్క మండలాన్ని కూడా ప్రభుత్వం కరువు మండలంగా గుర్తించకపోవడం పోవడం దారుణ మన్నారు. ఒంగోలు ఎంపీ వ్యాపారం, కేసులు వ్యవహారాలపై తప్ప జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎపి పిసిసి కార్యదర్శి చిలకల వెంకటేశ్వర రెడ్డి, తోటకూర విక్టర్, రహంతుల్లా పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధమైన వైద్యశాల

ప్రారంభానికి వైద్యశాల ముస్తాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో రూ. 28 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఏరియా వైద్యశాల పనులు వేగంగా జరిగాయి. వైద్యశాల భవన నిర్మాణం పూర్త య్యింది. రంగులు వేసి ప్రారంభానికి ముస్తాబు చేశారు. ఈ వైద్యశాల ప్రారంభిస్తే మార్కాపురం, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట, నంద్యాల, పల్నాడు జిల్లాలోని మాచర్ల మధ్య ప్రాంతంలోని సుమారు 20 మండలాలకు ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. దళితులు, గిరిజనులు, పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి రాను న్నాయి. ఈ పాటికే యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలలో ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. నూతన భవనాన్ని ప్రారంభిస్తే సుమారు 20 మంది వైద్య నిపుణులు, 50 మంది వైద్య సిబ్బంది, 50 మంది పారిశుధ్య కార్మికులు అందుబాటులోకి రానున్నారు. అన్ని రకాల ఆపరేషన్లు ఇక్కడే జరుగనున్నాయి. స్థానికులకు ఉపాధి దొరుకుతుంది. జనవరిలో ఈ వైద్యశాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆలయ ఆదాయం రూ.1,56,991

ప్రజాశక్తి-సిఎస్.పురం.

నారాయణస్వామి ఆలయం ఆదివారం ఆదాయం రూ.1,56,991 వచ్చినట్లు ఇఒ రమణారెడ్డి తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.53,870, ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.22,620, అన్నదానానికి రూ.80,501 వచ్చినట్లు ఆయన తెలిపారు. అన్నదానానికి గుంటూరు జిల్లా నరసరావుపేట గ్రామానికి పాలపర్తి లక్ష్మి నారాయణ, వెంగమ్మ దంపతులు రూ.50వేలు అందజేశారు.

CHANGE OF NAME

I, **SYED NOOR BHASHA** (Old Name), S/o. Meeravali, resident at D.No.4-69, Mynampadu Village, Santhanuthalapadu (M), Prakasam District- A.P., Have changed my name from **SYED NOOR BHASHA,** (Old Name) to **SHAIK NOOR BHASHA** (New Name) For all further purpose vide affidavit was before public notary dated 22-12-2023.

IN THE COURT OF THE MVACT CUM II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.P.No. : 2520 of 2018

Between:

K. Jaya Lakshmi and others ...**Petitioners**

AND

K. venkata Rama Raju And others ...**Respondents**

To

1). Sk. Khadhar Basha S/o Khasimsaheb Aged Major, Occu: Driver, R/o: 16/4/12/A, Kandukur Prakasam Dist - 523105.

Please take notice that the above petitioner had filed the above O.P. for grant of compensation for the death of her husband, in a motor accident, occurred on 01-03-2018 vehicle Involved in Crime Bearing No: AP-27-TU-3789, under the limits of P.S. Singarayakonda.

The above case is posted to 25-01-2024, at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

BY ORDER OF THE COURT)

Malakpet, Hyderabad.

K.ANAND REDDY

D.VENKAT RAMANA

Counsels for the Petitioner Address : Flat No.212, Jamuna Towers Malakpet,Hyderabad-500036.

'జైల్ సింగ్' కు నివాళి

యర్రగొండపాలెం : మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్తలూరి మల్లికార్జున చారి, మండల కన్వీనర్ జమ్ముజు వెంకటేశ్వర చారి, నాయకులు గుంటూరు వెంకటాచారి, బెజవాడ పెద్ద నాగేశ్వరావు, పాలంకయ్య, బొద్దోజు బాలయోగి, రామగిరి, రంగోజు, మల్లికార్జున చారి, సుబ్బయ్య, అనంత సురేష్ పాల్గొన్నారు.

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS No : 191/2018

కొప్పరపు శివన్నారాయణ (డైడ్) మరియు ఇతరులు ... వాదులు

మరియు

పిడూరి విజయలక్ష్మి(డైడ్) వగైరాలు.. ప్రతివాదులు

ప్రకటన

To

D2) పిడూరి ఉపేంద్ర

Adopted son of రాఘవేంద్రరావు, పెరిదేపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశంజిల్లా.

పై నెంబరు దావా లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ముట్టనందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా తేది11-01-2024 న వేసి ఉన్నారు కావున ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా గాని హాజరపడి మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానముచేయ బడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 11.01.2024

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు

M.గంగాధరరావు

K.శివ ప్రసాద్ రావు

Y.శ్రీనివాసులు

S.సత్యనారాయణ

పిటిషనర్స్ తరపు న్యాయవాదులు, ఒంగోలు

సెల్ నెం : 9866729690

మహారాజశ్రీ శ్రీయుత ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టు ఒంగోలు

EP NO : 658/2022

ఇన్

AOP NO : 982/2019

మధ్యలో

M/S శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ (లిమిటెడ్) చీరాల బ్రాంచ్ రిప్రజెంటెడ్ బై జి.పి.ఎ హోల్డర్ Y.గోపీచంద్ .... డి.హెచ్.ఆర్

మరియు

పాలపోగు పవన్ మరియు మరొకరు ....జె.డి.ఆర్

TO

J.D.R.2)గొర్రెపాటి శ్యామ్, తండ్రి మోషే, రామాలయం దగ్గర యద్దనపూడి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా ప్రస్తుతం బాపట్ల జిల్లా

పై నెంబరు E.Pని డి .హెచ్ .ఆర్ బాకీ వసూలు నిమిత్తం పై శ్రీయుత కోర్టులో దాఖలు చేసి ఎన్ని మార్లు మీకు కోర్టు వారు సమన్సు పంపి ననూ తీసుకోనందున పై కోర్టువారు మీకు సమన్లను పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారుపై EP తేది : 09-01-2024 న మీ యొక్క హాజరు కొరకై వాయిదా ఉన్నది కావున ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు

కొత్తగొర్ల వెంకటేశ్వర్లు

అడ్వకేట్, జిల్లా కోర్టు ఎదురు ఒంగోలు

సెల్ నెంబర్ : 9441441969

ప్రజాశక్తి 3
మంగళవారం 26 డిసెంబర్ 2023

మార్పుపై వైసిపి నేతల్లో ఆశలు...!

టిక్కెట్ రేసులో 'వెన్నా', డాక్టర్ కనకదుర్గ

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వైసిపి పావులు కదుపుతోంది. అందులో భాగంగా అభ్యర్థుల ఎంపికలో మార్పులకు శ్రీకారం చుట్టింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఆ పార్టీ నిర్వహించిన సర్వేల్లో తేలినట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పులు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది..!

మార్కాపురం నియోజకవర్గంలోనూ మార్పు జరుగుతుందేమో అన్నట్లుగా ఆ పార్టీ నిర్ణయాలను బట్టి తెలుస్తోంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాత కాపులు ఉండరని, కొత్త వారికి అవకాశం దక్కుతుందని తెలిసింది. అభ్యర్థుల మార్పుల ప్రక్రియపై కసరత్తు జరుగతున్న తరుణంలో వైసిపిలో టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ఆశలు పెరిగాయి. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డికి వచ్చే ఎన్నికల్లో అవకాశం ఇస్తామని, మరోసారి ఆశీర్వదించాలని ఇటీవల జరిగిన వైసిపి సామాజిక బస్సు యాత్రలో అగ్రనేతలు చెప్పిన విషయం తెలిసిందే..!

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత వైసిపిలో చర్చ జరిగినట్లు తెలిసింది. అక్కడ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఓటమికి కారణాలు ఏమిటనే దానిపై

వెన్నా హనుమారెడ్డి

డాక్టర్ కనకదుర్గ

అధ్యయనం చేసినట్లు తెలిసింది. అభ్యర్థుల మార్పు అనివార్యమని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేసినట్లు తెలిసింది. వైసిపి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు కొందరు త్యాగం చేయక తప్పదని సిఎం జగన్ చెప్పినట్లు ఆ పార్టీ నేతలు అంటున్నారు..!

ఈ క్రమంలో మార్కాపురం బరిలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేరు వినిపిస్తోంది. మార్కాపురం పట్టణంతో పాటు పొదిలి పట్టణంలో ఆర్యవైశ్యుల ఓటు బ్యాంకు శిద్దా రాఘవరావు బరిలో ఉంటే వైసిపికి అనుకూలంగా ఉంటుందనే ఆలోచనలో ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వైసిపికి ఎలాగూ బలం ఉన్నందున గెలుపు ఖాయమన్నట్లుగా ఆ పార్టీ పరిశీలకులు భావిస్తున్నారు.

మార్కాపురం నియోజకవర్గంలో వైపిపి తరపున పోటీ చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విహెచ్ఆర్ విద్యా సంస్థల అధినేత వెన్నా హనుమారెడ్డి వైసిపి ఆవిర్భావం నుంచి ప్రయత్నాలు సాగిస్తున్నారు. రెండుసార్లు టిక్కెట్ కోసం వెన్నా హనుమారెడ్డి ప్రయత్నించినా దక్కలేదు. వైసిపిలో ఆయన సీనియర్ నాయకుడు. పార్టీలో ఆది నుంచీ కొనసాగిన వారిలో వెన్నా హనుమారెడ్డి ఒకరు. ప్రస్తుతం మార్పు జరుగుతుందని ఆశలు పెట్టుకున్నారు. అవకావం ఇవ్వాలని వెన్నా హనుమారెడ్డి ఆ పార్టీ పెద్దల వద్ద కోరినట్లు తెలిసింది.

వచ్చే ఎన్నికల్లో వైసిపి టిక్కెట్ ఆశిస్తున్న వారి జాబితాలో డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ పేరు చేరింది. గతంలో వైసిపి ముఖ్య నేతలతో ఒంగోలు నిర్వహించిన సమీక్షలో వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి వద్ద డాక్టర్ కనకదుర్గ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరింది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ కనకదుర్గ రెండు దఫాలుగా పోటీ చేసి భంగపడ్డారు. రాజకీయ సమీకరణల నేపథ్యంలో డాక్టర్ కనకదుర్గ కేవలం కౌన్సిలర్‌గా మిగిలిపోవాల్సి వచ్చింది. వైసిపిలో మార్పు అనివార్యమైతే లోకల్‌గా అవకాశం ఇస్తారో... లేక నాన్ లోకల్‌కు జై కొడతారో వేచి చూడాల్సిందే..!

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

క్రిస్మస్ పండగను పురష్కరించుకొని మేయర్ గంగాడ సుజాత ఇంట సోమవారం సంబరాలు చేశారు. క్రిస్మస్ కేక్ కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే పిఎ కృష్ణారెడ్డి, కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, హరిబాబు, వైసిపి మహిళా నాయకురాలు బైరెడ్డి అరుణ, నాగేశ్వరరావు, భక్తసింగ్ పాల్గొన్నారు. **శింగరాయకొండ** : క్రిస్మస్ సందర్భంగా శింగరాయకొండ శ్రీరాంనగర్ చర్చి, కవనెంట్ చర్చిల్లో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు కూనపరెడ్డి వెంకట సుబ్బారావు, అయన సతీమణి మాజీ వైస్ ఎంపీపీ కూనపరెడ్డి వెంకట హైమావతి ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గూడూరి బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** క్రిస్మస్ పండుగ సందర్భంగా సిఎస్.పురం డిజిపేట నల్లమడుగుల అరివేముల, మిట్టపాలెం, గణేష్‌పల్లి, కంభంపాడు గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **పొదిలి :** క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను ప్రత్యేకంగా అలంకరించి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో పేదలకు దుస్తులు అందజేశారు. పొదిలి, మరిపూడి, కొనకనమిట్ల మండలాల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ (ఓల్డ్) వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొదిలి పెద్ద చర్చి, నేత పాలెం చర్చి వద్ద శీతల పానియాలు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాయల్, సభ్యులు ఈదుముడి కష్ణ, బాల ప్రసాదు, గుంటూరు శ్రీనివాసులు, శ్రీను, వెంకటేశ్వర్లు, వై. వెంకటేశ్వర్లు, వడ్లమాని శ్రీను, పోతకమూరి శ్రీను, పి. మల్లి, రావూరి శ్రీధర్, గుర్రం రాజు, పాస్టర్లు పాల్గొన్నారు. **కనిగిరి :** కనిగిరిలోని దుర్గం బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ప్రభు మనోహర్ దాస్, రెవరెండ్ ఎజ్రా, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మండల అధ్యక్షుడు దంతులూరి ప్రకాశం, చైర్మన్ గంట విద్యాసాగర్, సెక్రటరీ తాతపూడి సర్వోన్నత కుమార్, ట్రెజరర్ ఏనుబరి డేవిడ్,

ఒంగోలులో మేయర్‌కు కేక్ తినిపిస్తున్న బాలినేని ప్రణీత్ రెడ్డి

రత్నకుమార్, కమల మనోహర్ దాస్, సంఘ పెద్దలు నాగభూషణం ఎల్సఫన్ గోన సదానందం పాల్గొన్నారు. **కొండపి :** కొండపిలో గొడుకులపాలెం చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. .అనంతరం కేకు కట్ అందరికీ పంచిపెట్టారు. **గిద్దలూరు రూరల్ :** మండల పరిధిలోని ఓబుళాపురం క్రైస్తవ ప్రార్థనా మందిరంలో వైసిపి నాయకుడు వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి సహకారంతో చేరెడ్డి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా పేదలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, చేరెడ్డి జయరాం రెడ్డి, ముడియం రాజశేఖర్ రెడ్డి, యోగా టీచర్ నారాయణరెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి, ఓబులాపురం మాజీ సర్పంచి శీలం పొట్టిరెడ్డి పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** క్రైస్ట్ చర్చి సంఘ కాపరి పాస్టర్ అగస్టీన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దోర్నాల ప్రభుత్వ వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ పి.భాస్కర్ కుమార్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి దుస్తులు పంపిణీ చేశారు. జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్ చర్చిలో మినిస్ట్రీ వ్యవస్థాపకులు సింగ ఏసన్న కేక్ కటింగ్ చేశారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కాటి చెన్నయ్య, మేల్ నర్సింగ్ ఆఫీసర్ రాజేష్, లక్ష్మి కుమారి, లక్ష్మి, విశ్రాంత ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పులుగుజ్జు సామేలు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ డిపార్ట్‌మెంట్ కాటి మధు, కె. చెన్నయ్య, మర్రి ఒనేసీమ్, బొమ్మలాపురం విజయ, ఉరవకొండ ఏలియా, వైఎస్‌పి ఎస్‌టి సెల్ నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి వాక్యోపదేశం చేశారు. మండల పరిధిలోని పాత గోళ్లవిడిపి గ్రామంలో వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు గ్రామీణ వైద్యుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎం. లక్ష్మయ్య దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** జార్జి మెమోరియల్ ట్రస్ట్ అధినేత తాతపూడి దేవసహాయం, ఆయన సతీమణి వైస్ ఎంపిపి తాతపూడి మేరీ పుష్ప ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా విజయవాడలో స్థిర పడిన మండల పరిధిలోని గోకులం, కనిగిరి, వెలిగండ్ల చెందిన వారికి దుస్తులు పంపిణీ చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపిపి రామన మహాలక్ష్మి, జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తాతపూడి దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పొల్ల సుబ్రహ్మణ్యం, నాగూర్ యాదవ్, గజ్జల వెంకటరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ బొబ్బా వెంకటరెడ్డి, కుప్పనబోయిన వెంకటరామయ్య, గంజి రవీంద్రారెడ్డి, రొండా వెంకటేశ్వరరెడ్డి, కరెడ్ల తిరుపతయ్య, బక్కా కిశోర్ పాల్గొన్నారు. **దర్శి :** క్రిస్మస్ పండుగ సందర్భంగా తాళ్లూరు మండలం వెలుగువారిపాలెంలోని క్రిస్టియన్‌పాలెంలోని చర్చిలో గ్రామ సర్పంచి ముచ్చుమారి కోటేశ్వరమ్మ, బ్రహ్మారెడ్డి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. దర్శిలోనూ క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని సిద్ధవరం, చినమనగుండం, వెలిగండ్ల గ్రామాలలోని ఎస్సి కాలనీల్లో పర్యటించారు. క్రిస్టియన్ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దవరం ఎస్‌సి కాలనీలో కార్యకర్తలు నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి జెండా పోల్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోస్ట్‌మాస్టర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వై. నాగరాజు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మండల పరిధిలోని పెరిదేపి గ్రామానికి చెందిన పోస్ట్‌మాస్టర్ గంటెనపల్లి వెంకటేశ్వర్లు(47) ఈనెల 22న బైకుపై మద్దులూరు నుంచి కొండపి వస్తున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్‌ను ఓవర్ టేక్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రక్కు తగడంతో క్రింద పడిపోయాడు. వెంకటేశ్వర్లుకు తలకు బలమైన గాయాలు కావడంతో ఒంగోలులో రిమ్స్‌కు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య కోసం ప్రైవేటు ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఆసుపత్రి వైద్యులు అందించిన సమాచారం ప్రకారం కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాతలు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-సిఎస్.పురం

కస్తూరిబాయి బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు పాలుగుళ్ల లక్ష్మి తండ్రి వెంకటేశ్వర్లు, నల్లమడుగుల సహకారంతో యుటిఎఫ్ ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ సోమవారం అందజేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దాతల సహకారంతో మోడల్ పేపర్స్ పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వెంకటరావు, షేక్.పాదుషా, కోశాధికారి కె.వెంకటేశ్వర్లు, కెజిబివిఎస్ఒ షేక్.రేష్మ, యుటిఎఫ్ నాయకులు పఠాన్ నాయబ్‌రసూల్, ఈర్ల కొండయ్య, యన్.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సమస్యను వివరిస్తున్న వాలంటీర్లు

ఎంపీ మాగుంటకు వినతి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్లు ఎంపిడిఒ తమను తొలగించారని, తిరిగి తమను విధుల్లోకి తీసుకొనేలా చర్యలు చేపట్టాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని కోరారు. సోమవారం ఎంపీని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ తాము బాధ్యతాహితంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఎంపిడిఒ రాజకీయ నాయకులు మాటలు విని తమను అన్యాయంగా విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

వివాహ వేడుకల్లో ఎంపీ

మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మండల మాలకొండయ్య సోదరుడు కుమారుడు అశోక్‌కుమార్, సుప్రజ వివాహ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, సొసైటీ అధ్యక్షుడు బి.ఉపేంద్రచౌదరి, వైసిపి నాయకులు బొక్కిసం సుబ్బారావు, దివి శ్రీనివాసులు, యువ నాయకులు రాజీవ్‌చౌదరి, గొట్టిపాటి మురళి, మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరాల్లోనే క్రిస్మస్ పండుగ

చిన్నారులతో కలిసి అంగన్‌వాడీ కార్యకర్తల దీక్షలు

భట్టిప్రోలులో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - పంగులూరు

అంగన్‌వాడి కార్యకర్తల నిరసవధిక సమ్మె సోమవారం 13వ రోజు కొనసాగించారు. అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్ష చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె విరమించేది లేదని సిఐటియు కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. 13రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవటం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలను సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిలే నిరాహార దీక్షలో స్వర్ణలత, సరోజినీ, రాణి, వెంకటరమణమ్మ, లక్ష్మీ, సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె, దీక్షలో భాగంగా సోమవారం తహశీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన శిబిరంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీలు హెచ్చరించారు. క్రిస్మస్ సెలవైనమైనప్పటికీ పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు దీక్షా శిబిరంకు చేరుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి జి సుధాకర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కారంచేడు : న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 13 రోజులుగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమ్మె క్రిస్మస్ పండుగ రోజు కూడా కొనసాగించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద క్రిస్మస్ పండుగ రోజు కూడా అంగన్ వాడీ వర్కర్లు ఆందోళనలో కేక్ కట్ చేసి నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు అనిత, మేరీ, హఫీజ, వివిధ గ్రామాల నుండి వచ్చిన అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు, సిఐటియు జిల్లా పి కొండయ్య పాల్గొన్నారు.

చీరాల : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన దీక్షలు క్రిస్మస్ పండుగ రోజు కూడా కొనసాగాయి. స్థానిక తహశీల్దారు

పండుగరోజూ కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు నిరసన దీక్షలు చేశారు. 14రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. చర్చల సమయంలో తమ వద్ద బడ్జెట్ లేదని మాట్లాడిన ప్రభుత్వం వాలంటీర్లకు ఎక్కడి నుండి తెచ్చి జీతాలు పెంచారని ప్రశ్నించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ పేరుతో బైజుస్‌కు రూ.5వేల కోట్లు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. రుషికొండలో రూ.450కోట్లతో గెస్ట్ హౌస్ ఎలా కడుతున్నారని అన్నారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచడానికి డబ్బు లేదంటు ప్రభుత్వం రూ.కోట్ల నిధులు దుర్వినియోగం చేస్తుందని అన్నారు. జగనన్న ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. అంగన్‌వాడీల దీక్షలకు ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బి శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎ జ్యోతి, దుర్గ, ప్రియాంక పాల్గొన్నారు.

పర్చూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు పట్టు వీడకుండా పోరాటం చేస్తున్నారు. సోమవారం క్రిస్టమస్ పండుగ అయినప్పటికీ తదేక దీక్షతో స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మోకాళ్ళ మీద నుంచొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం పట్టుదలకు పోకుండా తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, బి చిన్నదాసు, ఎం డేవిడ్, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పర్చూరు తహశీల్దారు కార్యాలయం వద్ద మోకాళ్లపై ధర్నా

కారంచేడు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

చీరాల తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా

సంచార జాతులను ఆదుకొనే వారేరి?

◆ పుల్లలచెరువులో బొంతలు కుడుతూ జీవనం ◆ 30ఏళ్లక్రితం ఉపాధి కోసం వచ్చిన కుటుంబాలు ◆ ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నపం

బొంతలతో ఏర్పాటు చేసుకున్న గుడారం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

సంచార జాతుల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొదిలేసింది. స్థానిక బీసీ కాలనీలో పరదాలు వేసుకుని ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దుర్భర జీవితం గడుపుతున్న సంచార జాతుల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో ప్రస్తుతం వారికి ప్రభుత్వ పథకాలు అందడంలేదు. తిండి, గుడ్డ, నీడ కరువై అగమ్యగోచరంగా జీవిస్తున్నారు. ఏడాదికో చోట సంచార జీవనం గడుపుతూ ఉండే వీరికి రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు వంటి గుర్తింపులు కూడా లేకపోవడంతో ఎలాంటి ప్రభుత్వ పథకాలకూ నోచుకోవడం లేదు. దీంతో జగన్ ప్రభుత్వం ఇచ్చిన నవరత్నాలకు సంబంధించిన పథకాల్లో వీరెవరూ లబ్ధిదారులు కాలేకపోయారు.

గత ప్రభుత్వం ఏం చేసింది

యాచక వత్తి, బొంతలు కుట్టడం వీరి ప్రధాన వృత్తి. ఈ కులాలను ఆర్థికంగా, సామాజికంగా అవద్ధిలోకి తీసుకురావాలని గత ప్రభుత్వం అప్పట్లో ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకోసం ఆయా కులాలకు సంబంధించిన సర్వేలను చేవారు. వారు ఏయే ప్రాంతాల్లో ఉంటున్నారు? వారి జీవన విధానమేంటి? వారికి ఏయే ఆర్థిక కార్యక్రమాలు నిర్వహిస్తే అభివద్ధి చెందుతారన్న విషయంపై ప్రభుత్వం అధ్యయనం చేసింది. 32కులాలను అత్యంత వెనుకబడిన కులాలుగా అప్పట్లో గుర్తించారు. అసలు ఈ కులాలకు చెందిన జనాభా ఎంత మంది ఉన్నారన్న లెక్కలు తీయాలని నిర్ణయించారు.

దరిచేరని పథకాలు

బీసీ–ఏ కేటగిరీకి చెందిన ఈ కులాలు బాగా వెనుకబడిన జాబితాలో ఉన్నాయి. వీరు నివసిస్తున్న ప్రాంతాల్లో చాలా వరకూ ప్రభుత్వ పథకాలు చేరడం లేదని అప్పటి ప్రభుత్వం గుర్తించింది. వారి సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ స్థాయి చాలా తక్కువగా ఉండటంతో వారు ప్రభుత్వాల దష్టిలో పడటం లేదు. వారిలో ఎక్కువ మంది నిర్దిష్ట వత్తి లేకపోవడంతో యాచకవత్తికి అలవాటుపడ్డారని సర్వేల్లో తేలింది. వారికి తగిన వనరులు, నైపుణ్యం, సామాజిక స్థాయి లేకపోవడంతో ప్రధానమైన వత్తుల్లో భాగస్వాములు కాలేకున్నారని, వారిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు కావడం, పథకాలపై అవగాహన లేకపోవడంతో ప్రభుత్వ పథకాల్లో లబ్ధిపొందలేకపోయారని గుర్తించారు. ఎక్కువ మంది రోజుకో చోట సంచరిస్తుండటంతో వారికి నిర్దిష్టమైన రేషన్‌కార్డులుగానీ, ఆధార్ పొందలేకపోయారని తెలిసింది. బ్యాంకుల నుంచి రుణ సదుపాయం లేకపోవడంతో చాలామంది వడ్డీ వ్యాపారుల చేతుల్లో నలిగిపోతున్నారని, వారికి ఆర్థికంగా చేయూతనిస్తే అభివద్ధి చెందుతారని ప్రభుత్వం భావించింది. సంచారజాతులకు చెందిన వీరు చిన్నచిన్న వీధి వ్యాపారాలు చేసుకుంటున్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా వారికి రుణాలు అందించగలిగితే వారి వ్యాపారం వద్ధి చెంది జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అప్పట్లో అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ కులాలకు చెందిన సంచారజాతులు, యాచకులను ఉద్ధరించేందుకు కులాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు తయారు చేశారు. అయినా పుల్లలచెరువులో తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న వీరి పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ప్రభుత్వం ఆదుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు. తమకు ప్రభుత్వ పథకాలు ఇప్పించి తమ పిల్లలకు అమ్మ ఒడి, తదితర ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని కోరుతున్నారు. తాము పుల్లలచెరువు బీసీ కాలనీలో ప్రైవేటు స్థలాలలో గుడారాలేసుకుని బొంతల కుడుతూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఇటీవల ప్రభుత్వం జగనన్న కాలనీలలో ఐదు కుటుంబాలకు లబ్ధి చేకూరిందని, ఇక మూడు కుటుంబాల వారికి రాలేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే వారు లేరని ఆవేదన చెందుతున్నారు. తమకు ఇళ్లు ఇచ్చి రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

బొంతలు కుడుతున్న యువకుడు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ప్రజాశక్తి దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలో సోమవారం ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాసరావు, చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, చిన్ని హనుమ, కుందారపు రామారావు, చాగంటి గణపతి పాల్గొన్నారు.

ఎంపి మోపిదేవికి వినతి పత్రం ఇస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజా ప్రతినిధులకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి - బాపట్ల

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు యుటిఎఫ్ జిల్లా నాయకులు చెరుకుపల్లిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ జెడ్‌పి పిఎఫ్, ఎపీజిఎల్ఐసి క్లోజర్లు రుణాలు, సరండర్ లీవు, డిఎ అరియర్స్, రిటైరైన ఉపాధ్యాయులకు రావలసిన పెన్షన్, గ్రాట్యూటి, కమ్యుటేషన్ బకాయిల చెల్లింపుపై ఎంపికి తెలిపామని అన్నారు. వెంటనే చెల్లింపులు జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలో అందుబాటులో వున్న ఎంఎల్ఎలు కరణం బలరామకృష్ణమూర్తి, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్‌కు యుటిఎఫ్ బాధ్యులు బండి బిక్షాలు బాబు, షేక్ జానీ బాషా, కందిమళ్ళ రవిబాబు, ఆదినారాయణ, సునీల్ కుమార్, పాలపర్తి రామాంజనేయులు, అనంతమ్మ, శేషగిరి, శ్రీనివాసరెడ్డి, గాలం వీరాంజనేయులు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

విద్యుత్ దీపాల అలంకరణలో చర్చిలు

విద్యుత్ దీపాలంకరణలో చర్చిలు

ప్రజాశక్తి - చీరాల

లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకుని క్రైస్తవలంతా ఐక్యంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. ప్రార్థనా మందిరాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలను చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన నక్షత్రాలు, విద్యుత్తు కాంతులు పట్టణ ప్రజలను ఎంతగానో అలరించాయి. ప్రార్థన మందిరాల్లో క్రీస్తు పుట్టుకను వివరిస్తూ పాస్టర్లు ప్రత్యేక వాక్యంలను బోధించారు. అనంతరం క్యాండిల్ సర్వీస్ నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల కేక్ కటింగ్‌లు చేశారు. పట్టణంలోని సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చ్ విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలతో క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. సండే స్కూల్ విద్యార్థులకు ప్రత్యేక బహుమతుల అందజేశారు.

ఒంటికాలిపై అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ఒంటికాలువపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి ఆముదం మల్లేశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, సుభాషిణి, నాగమల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు,సునీత, అరుణ, జయమ్మ, నాగరాజుకుమారి, సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, రైతు సంఘం మండల నాయకుడు కనపర్తి సుబ్బారావు, అంగన్‌వాడీ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ధనలక్ష్మి, జయప్రద, లక్ష్మీ, సుజాత, నాగలక్ష్మి, రజిని, గోవిందమ్మ, విశ్రాంత ఉద్యోగులు షరీఫ్, సుభాన్, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కాకుమాను సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : అంగన్‌వాడీల సమ్మెకు మండల పరిధిలోని పసుకుమడుగు చెంచు గూడెంనకు చెందిన చిన్నారులు మద్దతు తెలిపారు. అనంతరం శిబిరంలో కూర్చొని దీక్షలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం.రఫి మాట్లాడుతూ చెంచు గిరిజనుల చిన్నారులకు పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి,కాశీశ్వరి పాల్గొన్నారు.

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, రూబెన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కెజి.మస్తాన్, పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మ్యూజికల్ చైర్స్ ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు తిరుపతమ్మ, యూనియన్ నాయకులు అచ్చమాంబ,ఉమాదేవి, నరసమ్మ,

వైపాలెంలో ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

దర్శిలో కుర్చీలాట ఆడుతున్న అంగన్‌వాడీలు

రాములమ్మ, సిఐటియు నాయకులు తాండవ రంగారావు, సంధు వెంకటేశ్వరరావు,నాగేశ్వరరావు, రంగనాయకులు, మోహన్‌రావుతో పాటు చైతన్య భారతి, ప్రశాంతి, వెంకటలక్ష్మమ్మ, జయమ్మ, సుబ్బారావు తదితరపాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకొని అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు జన విజ్ఞాన వేదిక ప్రతినిధుల , ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల ప్రతినిధులు మద్దతు

పెద్దదోర్నాలలో అంగన్‌వాడీలకు మద్దతుగా దీక్ష చేస్తున్న చిన్నారులు

తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

టంగుటూరు : అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్క రించడంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని, వెంటనే దానిని వీడనాడి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి రాము డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ప్రభాకర్, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు బెల్లం శేషమ్మ, పిడుగురాళ్ల క్రాంతి, సుభాషిణి, కరీమున్నీసా, శ్రీదేవి పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. రిలే నిరాహార దీక్షలు సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ దీక్షలను జెవివి నాయకులు జి. శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయ కులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, సౌందర్యరామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు : అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు, టిఎన్‌టియుసి బాపట్ల పార్లమెంట్ నాయకుడు పావులూరి నారాయణస్వామి చౌదరి, చెరుకూరి వెంకట సుబ్బయ్య, పొన్నం భాస్కరరావు, గుంటూరు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుమ్మ బాలనాగయ్య మాట్లాడారు. అంగన్‌వాడీల సమ్మెను ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోందన్నారు. అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొండపిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కనిగిరిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మద్దిపాడులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

బండలాగుతున్న ఎడ్లజత

ఉత్సాహంగా ఎడ్లపోటీలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని దేవరాజుగట్టు గ్రామ సమీపంలో వెలిసియున్న శ్రీకాశినాయన ఆశ్రమంలో 28వ ఆరాధన మహోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి పాలపండ్ల సైజు పశుప్రదర్శను సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పల్నాడు జిల్లా తాళ్ళూరుకు చెందిన రాయపాటి విశ్వాసరావు, పల్నాడు జిల్లా పాకాలపాడు గ్రామానికి చెందిన కంచేటి శివల ఎడ్ల జత 2,702.11 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. విజేతకు రూ.25వేల నగదును మార్కాపురంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ నిర్వాహకులు అందజేశారు. పల్నాడు జిల్లా మతకమళ్ళ గ్రామానికి చెందిన ముంద్రు మల్లయ్య బ్రదర్స్ ఎడ్ల జత 2,600 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతకు రూ.20 వేల నగదును మార్కాపురానికి చెందిన గొలమారు లక్ష్మిరెడ్డి, బట్టగిరి సుబ్బారెడ్డి, కోటపాటి కాశయ్య అందజేశారు. గుంటూరు జిల్లా కొండపాటూరు గ్రామానికి చెందిన పోతిన లక్ష్మీచౌదరి ఎడ్ల జత 2,574 అడుగులు లాది తృతీయ స్థానంలో నిలిచింది. విజేతకు రూ.15వేలను లోచన్ కంటి వైద్యశాల వైద్యులు డాక్టర్ ఫణింద్రారెడ్డి, డాక్టర్ శ్వేత అందజేశారు. బాపట్ల జిల్లా మార్టూరు గ్రామానికి చెందిన గౌతుకట్ల వెంకటకృష్ణ ఎడ్ల జత 2,559.5 అడుగులు లాగి నాల్గవ స్థానంలో నిలిచాయి. విజేతకు రూ.10వేల నగదును మార్కాపురం మండలం దరిమడుగు గ్రామానికి చెందిన జవ్వాజి కృష్టారెడ్డి అందజేశారు. గుంటూరు జిల్లా పత్తిపాడు గ్రామానికి చెందిన పమిడి అంజయ్యచౌదరి ఎడ్ల జత 2,518.11అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచింది. విజేతకు రూ.5వేల నగదు బహుమతిని జవ్వాజి లోకనాథరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి- దర్శి

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం 500 మీటర్ల పొడవైన జెండాతో ర్యాలీ నిర్వహించనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ వై. మహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొంటారని తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పండుగ పూట గడిచేదెలా..?

- ఆకాశానంటుతున్న బియ్యం ధరలు
- ప్రజల్లో ఆందోళన
- వరి సాగు తగ్గడమే కారణమంటున్న వ్యాపారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలోని రైతులు వరి సాగుకు ఆసక్తి చూపుతారు. అయినప్పటికీ బియ్యం ధరలు భగ్గుమంటున్నాయి. ఏడాది లోపు బస్తాపై రూ.200 నుంచి రూ.250 వరకూ పెరిగింది. సూపర్ ఫైన్ రకం బియ్యం 25 కేజీల బస్తా రూ.1,326 నుంచి రూ.1,550 చేరింది. రిటైల్స్ రూ.1,600 వసూలు చేస్తున్నారు. ఇక ఫైన్ రకం రూ.1,160 నుంచి రూ.1,350, మధ్యస్థ రకం రూ.1,250ం, సాధారణ రకం రూ.900 నుంచి రూ.1,000 చేరింది. కొందరు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించి, పాలిష్ పట్టించి, కొంత ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మరికొంత కిలో రూ.25 చొప్పున దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. వీటినే కిలో రూ.35 నుంచి రూ.40 అమ్ముతున్నట్లు సమాచారం.

భారంగా బియ్యం ధర..

సన్న రకాల బియ్యం ధరలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ గణాంకాల ప్రకారం ఈ ఏడాది బియ్యం సగటు ధర కిలో రూ. 43.19 మాత్రమే ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బియ్యం అధిక ధరకు అమ్ముతున్నారు. తడిసిన, రంగు మారిన, ఎక్కువ కాలం నిల్వ ఉన్న రకాలు కూడా రూ.35 కంటే తక్కువకు లభించట్లేదు. కామన్ వెరైటీ మాత్రమే రూ.40 విక్రయిస్తున్నారు. ఇస్తున్నారు. కిలో రూ.50 తక్కువగా బియ్యం ధరలు లేవు. గతేడాది కిలో రూ.40-45 మధ్య ఉన్న బియ్యం ఇప్పుడు రూ. 55లు చెప్తున్నారు. సన్న బియ్యం కిలో రూ.64 పలుకుతోంది. బాస్మతి రకం కిలో రూ. 120 చెప్తున్నారు. గత నెలలో సూపర్ ఫైన్ కిలో సగటున రూ.57, ఫైన్ రకం రూ.50, సాధారణ రకం రూ.38 ఉన్నాయి. నెల రోజుల్లోనే కిలోకు రూ.5 నుంచి రూ.10 వరకు పెరిగాయి.

తప్పని అధిక రేట్లు..

గతంలో నాలుగైదేళ్లకోసారి పెరిగే బియ్యం ధరలు గత ఐదేళ్లుగా ఏటా పెరుగుతూనే ఉన్నాయి. పెళ్లిళ్ల సీజన్‌తో నిమిత్తం లేకుండా గతేడాది కాలంలో నెలనెలా బియ్యం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దేశంలో బియ్యం ధరలు పెరుగుతున్నాయని గత జూలైలో బాస్మతేతర రకాల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. దీంతో విదేశాల్లో వరికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ధాన్యం అధికంగా పండించే ఆంధ్రప్రదేశ్‌లోనూ బియ్యం ధరలు ఏమాత్రం తగ్గకపోగా, స్థానికంగా పెరుగుతూనే ఉండటం గమనార్హం. పేదలు బియ్యం కొనుగోలు చేయలేక అవస్థలు పడుతున్నారు.

బియ్యం ధరలను నియంత్రించాలి

వెంకట సుబ్బయ్య, మల్లాపాలెం

వ్యాపారస్తులు బియ్యం ధరలను తమ ఇష్టాను సారంగా పెంచుతున్నారు. ఈ ఏడాదిలోనే కేజీకి రూ. 10 పెరిగింది. దీనికి తోడు బియ్యం బస్తాల తూకాల్లోనూ తేడాలుంటున్నాయి. ప్రభుత్వం బియ్యం ధరలపై నియంత్రణ విధించాలి. వ్యాపారులు ఇష్టానుసారంగా బియ్యం ధరలు పెంచకుండా చర్యలు చేపట్టాలి.

ఊడిపోతున్న ఆర్టీసీ బస్సు చక్రాలు

ప్రజాశక్తి - రేపల్లె

ఆర్టీసీ బస్సు చక్రాలు ఊడి పోతున్నాయి. వర్షాకాలంలో అధ్వానంగా మారిన రోడ్లు, కాలం చెల్లిన బస్సులతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన తీర ప్రాంత ప్రయాణికుల్లో అధికమవుతోంది. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అన్న నమ్మకం క్రమంగా కోల్పోతుంది. ప్రస్తుతం ఆర్టీలో ప్రయాణం అంటే క్షేమంగా గమ్యం చేరతామా అన్న భయం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ ప్రయాణికులకు కలుగుతుంది. ఇటీవల జరిగిన ప్రమాదమే దీనికి ఉదాహరణ. ఏటా 10కొత్త బస్సులు రావాల్సి ఉన్నప్పటికీ నిధులు రాకపోవడంతో పాత బస్సులకే మరమ్మతులు చేసి నడిపిస్తున్నారు. ఇటీవల కాలంలో వివిధ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురైన ఘటనలు చూశాక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి ఘోరంగా తయారవడంతో ఆటోలు, ప్రైవేటు వాహనాలు అంతగా తిరగడం లేదు. ఆర్టీసీ బస్సులే దిక్కయ్యాయి. వాటిలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. నిబంధనల ప్రకారం 10లక్షలకుపైగా కిలోమీటర్లు తిరిగిన బస్సులను ఆర్టీసీ పక్కన పెట్టాల్సి ఉంటుంది. అయితే రేపల్లె ఆర్టీసీ డిపోకు 50సొంత బస్సులుండగా వాటిలో 10లక్షల కిలోమీటర్లకుపైగా తిరిగిన బస్సులే అధికంగా ఉన్నాయి. 12లక్షల కిలోమీటర్లకుపైగా తిరిగిన బస్సులను సరకు రవాణాకు తరలించాల్సి ఉన్నప్పటికీ కొత్త బస్సులు లేకపోవడంతో పాత బస్సులకే రంగులేసి, మరమ్మతులు చేసి సర్వీసులు నడిపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 2వేల కొత్త బస్సుల కొనుగోలుకు రూ.300కోట్ల వరకు కేటాయించే ప్రభుత్వం కొన్నేళ్లుగా దానిని నిలిపేసిందని కార్మిక సంఘాల నాయకులు చెబుతున్నారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్తవాటిని తీసుకురాకపోతే ఏదైనా అనర్థం జరిగితే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రేపల్లె డిపో నుండి 6.30గంటలకు వయా తుమ్మల మీదగా లంకెవానిదెబ్బ 40మంది ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు కండిషన్లో లేకపోవడంతో బస్సు ముందు చక్రం ఊడి పడిపోయింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రాణాలతో బయటపడ్డామని ప్రయాణికులు చెబుతున్నారు. డిపో మేనేజర్ డీజే సుందరం డ్రైవర్ తప్పు చేసినట్లు డ్రైవర్ని చివాట్లు పెట్టి బాపట్ల డిఎం ఆఫీసుకు వివరణ కోసం డ్రైవర్ను పంపించారు. డిపో మేనేజర్ను వివరణ కోరగా తాను పనిలో ఉన్నానని, రెండు రోజులు వరకు వీలుపడదని తెలిపారు.

ఇటీవల తీరప్రాంతంలో వెళుతున్న బస్సుకు ఊడిచన చక్రాలు

సాహితీవేత్త లక్ష్మీకాంతమ్మకు నివాళి అర్పిస్తున్న నేతలు

సాహితీ రుద్రమ 'లక్ష్మీకాంతమ్మ'

ప్రజాశక్తి - బాపట్ల

ఆంధ్ర కవయిత్రుల చరిత్ర గ్రంథస్తం చేసి తెలుగు సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానాన్ని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సొంతం చేసుకున్నారని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. లక్ష్మీకాంతమ్మ జయంతి సందర్భంగా స్థానిక టౌన్ హాలులోని ఆమె విగ్రహానికి పూలమాలవేసి సోమవారం నివాళులు అర్పించారు. సాయిబాబు మాట్లాడుతూ సంస్కృతాంధ్ర భాషల్లో దిట్టైన ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ 18పుస్తకాలు రచించారని అన్నారు. ప్రచండ వక్తృత్వ ప్రావీణ్యానికి ఆమె సాహితీ రుద్రమ బిరుదును అందుకున్నారు. కేరళ ప్రభుత్వం ప్రచురించిన ప్రపంచ సాహిత్య చరిత్రలో ఆమె రచనలకు స్థానం దక్కిందని అన్నారు. స్వాతంత్రోద్యమం, ఆంధ్రోద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి కళా ప్రపూర్ణ పురస్కారాన్ని అందుకున్నారని అన్నారు. ఆమె రచనలపై పరిశోధనలు చేసి పలువురు పిహెచ్‌డి పట్టాలు పొందారని చెప్పారు.

నిర్మాణం పూర్తయినా ప్రారంభం కాని ఆరోగ్యకేంద్ర భవనం

ప్రారంభం కానీ ఆరోగ్య భవనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో నూతనంగా నిర్మించిన సామజిక ఆరోగ్య భవనం పనులు పూర్తయ్యాయి. కానీ ప్రాంబానికి నోచుకో లేదు. రూ.కోట్ల నిధులు వెచ్చించి నిర్మించిన భవనానికి విధ్యుత్ సౌకర్యం లేకపోవటంతో ప్రారంబానికి ధురమయ్యింది. ఈపాటికే అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమాకురాయి. కానీ విద్యుత్ సౌకర్యం లేకుండా ప్రారంభిస్తే దీనిలో అవసరమైన మిషన్లు ఏ విధంగా పని చేస్తాయని వైద్యులు ప్రశ్నిస్తున్నారు. మండలాల నుండి ఇక్కడకు రోగులు విచేస్తూ ఉంటారని, అత్యవసర సమయంలో ఆఫరేషన్ చెయ్యటానికి అవసరమైన విద్యుత్ అందుబాటులో లేకపోతే తీవ్రమైన సమస్య ఏర్పడుతుందని వాపోతున్నారు. సంభంధిత ఉన్నంతధికారులు చొరవ చూపి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తే రోగులకు అందుబాటులో ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

జయంతిపేట చర్చిలో స్వీట్లు పంచుతున్న టిడిపి నాయకులు

చర్చిల్లో మిఠాయిల పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

క్రిస్మస్ పండుగ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య సూచన మేరకు టిడిపి నాయకులు చీరాల, పేరాల పట్టణంలోని చర్చిలలో స్వీటు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపేట మాజీ ఉసర్పంచి కౌత్రపు జనార్ధనరావు, మద్దిన వెంకటేశ్వరరావు, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, నరాల తిరుపతరాయుడు, తెలప్రోలు నాగేశ్వరరావు, లావేటి శ్రీనివాసతేజ, కాగిత మంగపతి, రోశయ్య, దుడ్డు హరిప్రసాద్, దుడ్డు జయరాం, కొమ్ము మహేంద్ర, డొక్క ప్రదీప్, రవీంద్ర పాల్గొన్నారు.

తెలుగు కవయిత్రులకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

తెలుగు కవులకు నివాళి అర్పిస్తున్న డాక్టర్ శ్రీనివాస్

సాహితీ రుద్రమ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ బాపట్ల వాస్తవ్యులు కావటం, అభినవ తిక్కన తుమ్మల సీతారామమూర్తి బాపట్ల సమీప గ్రామమైన అప్పికట్ల వాస్తవ్యులు కావటం గర్వ కారణమని ప్రజాకవి, వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో తుమ్మల సీతా రామమూర్తి 122వ జయంతి, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ 106వ జయంతి సభకు ఆయన అధ్యక్షత వహించారు. తెలుగు స్త్రీవాద కవయిత్రులలో ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ ప్రముఖులని అన్నారు. స్త్రీవాదంతో కూడిన స్త్రీలే రాసిన కథలతో కథామందారం అనే తొలి కథా సంకలనాన్ని ప్రచురించారని అన్నారు. సభకు విచ్చేసిన రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ కళా ప్రపూర్ణ, డాక్టర్, ఆంధ్ర సరస్వతి, ఆంధ్ర విదుషీ కుమారి తదితర బిరుదులతో సన్మానింపబడ్డారని అన్నారు. ఆంధ్ర కవయిత్రులు, కన్యకా సుప్రభాతం, హంస విజయం, జాతిపిత, నా తెలుగు మాంచాల, సాహితీ రుద్రమ వంటి గ్రంథాలు రచించారని అన్నారు. మర్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ తెలుగులెంక, అభినవ తిక్కనగా ప్రసిద్ధి చెందిన తుమ్మల సీతారామమూర్తి బాపట్ల జిల్లాలోని కావూరు గ్రామంలో జన్మించారని, అప్పికట్లలో స్థిరపడ్డారని అన్నారు. మహాత్మా గాంధీ ఆస్థాన కవిగా ప్రశంసించబడ్డారని గుర్తు చేశారు. గాంధీ గానం, రాష్ట్ర గానం, ఉదయ గానం, ధర్మ జ్యోతి, పెదకాపు, ఆత్మార్పణం, భజ గోవిందం వంటి గ్రంథాలు రచించారని అన్నారు. సభలో ఆదం షఫీ, ఎన్ కృష్ణ, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, పువ్వాడ వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'తో యువతకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - అద్దంకి

'ఆడుదాం ఆంధ్ర' క్రీడా మహోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలని వైసిపి ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక బంగ్లాలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని పెద్ద క్రీడా పండుగను సిఎం జగన్మోహన్‌రెడ్డి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని కొనియాడారు. నేటి నుండి ఫిబ్రవరి 10వరకు వివిధ దశల్లో క్రీడలు జరుగుతాయని అన్నారు. అనేక రుగ్మతలకు లోనై అనారోగ్యానికి గురవుతున్న యువత క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి క్రీడల్లో రాణించేలా క్రీడాకారులకు ప్రోత్సాహం తోడవుతుందని అన్నారు. ఈనెల 27నుండి జనవరి 2వరకు సచివాలయ స్థాయిలో, జనవరి 10నుండి 23వరకు మండల స్థాయిలో, జనవరి 24నుండి 31వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 31నుండి ఫిబ్రవరి 5వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 6నుండి 10వరకు రాష్ట్ర స్థాయిలో క్రీడలు జరుగుతాయని అన్నారు. యువతీ, యువకులతో పాటు తల్లి, దండ్రులు పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. 27న కబాడీ, 28న వాలీబాల్, 29న ఖోఖో, 30న బ్యాడ్మింటన్, జనవరి 2క్రికెట్ పోటీలు జరుగుతాయని అన్నారు. మండలంలో 6374మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోట శ్రీనివాసకుమార్, ప్రభాకరరెడ్డి, రాఘవరెడ్డి, చిన్ని శ్రీమన్నారాయణ, బివి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో వైసిపి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి

మూడు బైకులు ఢీ కొని ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - బాపట్ల

మూడు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఐదుగురికి గాయాలైన సంఘటన పట్టణంలోని ఉప్పరపాలెం రైల్వే గేట్ మార్గంలో ఆర్ అండ్ గెస్ట్ హౌస్ వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మద్యం సేవించిన యువకులు అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడపడంతో ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. గాయపడిన యువకుల్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడు

చీరాల రైల్వే స్టేషన్‌లో పనిచేయని లైటింగ్ బోర్డులు

రైల్వే స్టేషన్‌లో పనిచేయని బోర్డులు

ప్రజాశక్తి - చీరాల

రైల్వే స్టేషన్‌లో ఆగేదే ఒక్కటి లేదా రెండు నిమిషాలు. ఆ కొద్ది సమయంలో తాను ఎక్కబోయే బోగీ ఎక్కడుందో వెతుక్కుని పరుగులు తీయడం కష్టం. లైటింగ్ బోర్డులు పనిచేస్తే ఏ బోగీ ఎక్కడ ఆగుతుందో తెలుస్తుంది. ఆ ప్రకారం వేచి ఉండి సకాలంలో రైలు ఎక్కేవీలుంటుంది. అయితే కొద్ది రోజులుగా రైల్వే స్టేషన్‌లో ఏ రైలు ఎక్కడ ఆగుతుందో తెలిపే బోర్డులు పనిచేయడంలేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే అధికారులు స్పందించి లైటింగ్ బోర్డులను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గాడిద పాలే జీవనాధారం

ప్రజాశక్తి- యర్ర గొండపాలెం

గాడిద పాలు పితుకుతున్న శాంతమ్మ

పని చేయకుండా ఖాళీగా తిరిగే వాళ్లను ఎందుకులా అలా గాడిదలా తిరుగుతావని చులకనగా మాట్లాడ తారు. ఆలా అంటే తెలుగు తెలియని గాడిదేలు ఊరు కుంటాయేమో గానీ పల్నాడు జిల్లా గురజాలకు చెందిన కొందరు మాత్రం వప్పుకోరు. ఎందుకంటే వారు జీవనం కోసం ఆధారపడిందే గాడిదలు మీద. ఆ జిల్లాకు చెందిన రెండు కుటుంబాల వారు గాడిదలను తిప్పుతూ వాటి నుంచి పాలను పిండి చిన్న గ్లాసుడు పాలను రూ.వంద కు విక్రయిస్తున్నారు. గాడిద పాల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయనడంతో నేటి ఆధునిక సమాజంలో రోగాల పరమై జీవనం సాగిస్తున్న అనేక మంది ఈ పాలను తాగితే స్వస్థత చేకూరుతుందని ఆశిస్తున్నారు. గంగిగోవు పాలు గరిటెడైనను చాలు కడివెడైననేమి కరము పాలు అన్న శతక పద్యం సవరించుకోవాల్సిందే.

ప్రచారం నేపథ్యంలో పెరిగిన గిరాకీ

గాడిద పాలను కొద్ది కొద్దిగా రోజుకు మూడు పూటల చొప్పున మూడు రోజులు పాటు తాగితే ఆయానం, ఉబ్బసం, జలుబు, రొంప, పిల్లలకు దగ్గు తదితర రోగాలు తగ్గుతాయంటూ ప్రచారం జరుగుతున్న నేపద్యంలో గాడిద పాలకు మంచి గిరాకీ వచ్చింది. గాడిద పాలు విక్రయించే శాంతమ్మను పలుకరించగా తాము గురజాలలో 15కుటుంబాల వారం ఉన్నట్లు చెప్పింది. వర్షాకాలం, సీతాకాలంలో సంచార జీవనం గడుపుతూ పాలు అమ్ముకుంటామని తెలిపింది.

క్రిస్మస్ ప్రార్ధనలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

క్రీస్తు జననం దివ్యసందేశం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

ఏసుక్రీస్తు ప్రపంచానికి ఇచ్చిన దివ్య సందేశం మానవాళికి శుభపరిణామని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని జాగర్లమూడి వారిపాలెం చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన సోమవారం పాల్గొన్నారు. ఒక సామాన్యుడిగానే సాటి మనిషికి సేవచేసి, కష్టాల్లో అక్కున చేర్చుకుని, సమాజసేవకు ఎలాంటి అధికారాలు అవసరం లేదని నిరూపించిన మానవతామూర్తి క్రీస్తు అన్నారు. సహనం, క్షమాగుణాలు ఎంత గొప్పవో చెప్పేందుకు తన రక్తం చిందించిన క్రీస్తు జన్మదినం పవిత్రమని కొనియాడారు. కరుణామయుడు లోక రక్షకుడుగా దివి నుంచి భువికి వచ్చిన శుభ సందర్భమే క్రిస్మస్ పండుగని అన్నారు. ఏసు క్రీస్తు ఆగమనమే ఒక దివ్య సందేశమని అన్నారు. విశ్వమానవ హితానికి శుభ సమయమని అన్నారు. క్రైస్తవ సోదర, సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

పలువురికి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 12వ వార్డులో కొమ్మి చెంచయ్య దశదిన కార్యక్రమానికి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ హాజరై ఆయన చిత్రపటానికి, 11వ వార్డులో నాగసూరి ఆంజనేయ వర ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రప టానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. గొట్టిపాటి వెంట టిడిపి నాయకులు గార్లపాటి శ్రీనివాసరావు, చిన్ని లక్ష్మీశ్రీని వాసరావు, హనుమ, కుందారపు రామారావు ఉన్నారు.

బాధిత కుటుంబానికి వితరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

సహాయం చేస్తున్న ప్రతినిధులు

వేమూరు మండలం వరహాపురంకు చెందిన వెల్లమటి మరియదాసు ట్రాక్టర్ డ్రైవర్గా పని చేస్తూ ప్రమాదంలో కాళ్ళు దెబ్బతిని కుటుంభం ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న గ్రేట్ ఫౌండేషన్ అధినేత కైదేపల్లి శాలెం రాజు ప్రతినెలా నిత్యవసర సరుకులు అందజేస్తానని హామీని ఇచ్చారు. సోమవారం ఫౌండేషన్ సభ్యులతో సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహేష్, సురేష్, అనిల్ పాల్గొన్నారు.

పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులు

నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

క్రిస్మస్ పండుగ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ కాలనీ, గాదె వెంకటరెడ్డి నగర్, డంపింగ్ యార్డ్ వద్ద నివాసం ఉంటున్న పేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో రవిరాజా, అంకయ్య, ప్రసాదు, రత్నప్రసాద్ పాల్గొన్నారు.

ఏడు నెలలుగా జీతం లేదు

భట్టిప్రోలు పిట్టర్ నాగరాజు ఆవేదన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక పంచాయతీలో గత ఏడు నెలలుగా ఫిట్టారుగా పనిచేస్తూ వాటర్ ట్యాంకు నుండి నీటి విడుదల చేస్తూ వేతనం లేక ఇబ్బంది పడుతున్నట్లు కట్టా నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక 2వ వార్డు సభ్యురాలు భర్తగా ఉన్న నాగరాజు పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి పంచాయతీలో తనకు ఏదో ఒక పని ఇవ్వాలని పాలకవర్గ సభ్యులను, కార్యదర్శి, సర్పంచితోపాటు వివిధ సార్లు మంత్రి నాగార్జున దృష్టి కూడా తీసుకువెళ్లినట్లు తెలిపారు. దీంతో నాగార్జున సైతం నాగరాజును ఏదో పని చేర్పించుకోవాలని ఆదేశించడంతో సర్పంచ్, పాలక వర్గ సభ్యులు గత ఏడు నెలల నుండి ట్యాంక్ వాచరగా (పిట్టర్) నియమించుకున్నారు. అప్పటి నుండి క్రమం తప్పకుండా ప్రతిరోజు నీటిని విడుదల చేస్తూ కార్యాలయానికి హాజరై హాజర పట్టికలో సంతకాలు కూడా చేస్తున్నాడు. అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి వేతన బిల్లు పెట్టకుండా కాలయాపన చేస్తూ తమను ఇబ్బంది పెడుతున్నాడని ఆరోపించారు. సర్పంచ్ కూడా తనకు బిల్లు పెట్టి వేతనం ఇవ్వాలని కార్యదర్శికి చెబుతున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ తనను ఇబ్బంది పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎలాంటి కూలీ పని లేకుండా దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న తనకు వేతనం లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోయాడు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి తన బిల్లును వేతన రూపంలోకి మార్పు చేసి వేతనం అందించే విధంగా చూడాలని కోరుతున్నాడు.

ఫిట్టర్ విధుల్లో నాగరాజు, హాజరైనట్లున్న హాజరు పట్టిక

జాతీయ జూనియర్ ఖోఖో పోటీలకు ఏపీ జట్టు

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 27నుండి 31వరకు ఛత్తీస్గడ్ రాష్ట్రంలోని రాయపూర్ పట్టణంలో జరిగే జాతీయ స్థాయి కోకో పోటీలకు అండర్ 18ఆంధ్ర ప్రదేశ్ బాలురు జట్టు సోమవారం బయలుదేరి వెళ్ళింది. ఈ జట్టుకు ఈనెల 1నుండి 24వరకు స్థానిక మాగుంట సబ్బురామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లోని ఎస్ఆర్ఆర్ కోకో అకాడమీలో శిక్షణ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పిడి, రాష్ట్ర కోకో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి మాట్లాడుతూ 24 రోజులుగా జరిగిన కోచింగ్ క్యాంపుకు భోజన సౌకర్యం కల్పించిన కనిగిరి మాజీ ఎమ్మెల్యే, ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రాన్ ముక్కు కాశిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు రూ.30వేల విలువచేసే క్రీడా దుస్తులను ఇంకొల్లు మండలం గంగవరం గ్రామానికి చెందిన మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు అందించారు. జాతీయ ఖోఖో పోటీల్లో క్రీడాకారులు మంచి క్రీడను ప్రదర్శించి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించాలని గ్రామ పెద్ద, మాజీ ఎంఎల్ఎ, కోకో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి కాశీ విశ్వనాథరెడ్డి, కె భాస్కరరావు క్రీడాకారులను ఆశీర్వదించారు. ఈ బాలురు జట్టుకు కె పేరిరెడ్డి కోచ్గా, గణేష్, మహమ్మద్ మేనేజర్లుగా వ్యవహరిస్తారని చెప్పారు.

జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటున్న ఖోఖో రాష్ట్ర జట్టు

బాలుర జట్టు వివరాలు

ప్రకాశం జిల్లా నుండి ఎన్ శాలెంరాజు, వై సుధీర్ కుమార్, ఎం మంత్రు నాయక్, జి నాని, పి గోపి, ఎస్ మహేష్ బాబు, విజయనగరం జిల్లా నుంచి బి దిలీప్ కుమార్, ఎస్కె షబ్బీర్, విశాఖపట్నం జిల్లా నుంచి జి చిరంజీవి, కర్నూలు జిల్లా నుంచి కె జగదీష్, నెల్లూరు జిల్లా నుంచి పి శశికుమార్, గుంటూరు జిల్లా నుంచి వి ప్రజ్ఞామనోహర్, కృష్ణా జిల్లా నుంచి టి తిమోతి, చిత్తూరు జిల్లా నుంచి ఎస్ వినోద్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా నుంచి కె శివశంకర్లు పాల్గొంటున్నారు.

మేరీ మాత దేవాలయం ప్రారంభం

ప్రజాశక్తి- సంతమాగులూరు

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న హనిమిరెడ్డి

క్రీస్తు ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, శాంతి, సామరస్యం కోసం ఏసుప్రభు బోధనలు భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని వైసీపీ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి కోరారు. మండలంలోని ఏల్చూరు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు నూతనంగా నిర్మించిన మేరీమాత దేవాలయాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలోని వివిధ చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రీస్తు సేవకులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట సంతమాగులూరు ఎఎంసి వైస్ చైర్మన్ ముసలారెడ్డి, సర్పంచి మందా సూరిబాబు, వెంకటేశ్వరరెడ్డి, బి శేషిరెడ్డి పాల్గొన్నారు.

సందర్శించిన కృష్ణ చైతన్య

ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని, ప్రేమ, దయ, కరుణ ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏల్చూరు గ్రామంలో క్రైస్తవ సోదరులు నూతనంగా నిర్మించిన మేరీమాత దేవాలయాన్ని ఆయన సోమవారం సందర్శించారు.

పంగులూరు : ప్రపంచం మొత్తం జరుపుకునే ఏకైక క్రిస్టమసేనని వైసిపి ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని రేణింగవరం సెంటర్లోని విక్టరీ పెట్రోల్ బంకు దగ్గర ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. క్రిస్టమస్ కేకును కట్ చేశారు. యేసు క్రీస్తు చెప్పిన మంచి మార్గంలో అందరూ నడవాలని అన్నారు. పాపులను రక్షించడానికి శాంతి, సమాధానం మార్గంలో క్రీస్తు నడిచారని అన్నారు. వ్యాపారాలు చేసుకునే తనను దేవుడు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పంపించాడని, మీ కుటుంబంలో వ్యక్తిగా మీ కష్ట, సుఖాల్లో మీ ఆప్తుడిగా ఆదరించాలని కోరారు. ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. పాస్టరు బైబిల్ చదివి వాక్యాన్ని వినిపించారు. కార్యక్రమంలో వైసీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పులికం కోటిరెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు బివి కృష్ణారెడ్డి, విక్టరీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుమర్తి సుధాకర్, రేణింగవరం సర్పంచ్ హరిప్రసాదరెడ్డి, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ జువ్వి రాము పాల్గొన్నారు.

మనుధర్మ శస్త్ర ప్రతులు దగ్ధం చేస్తున్న ఐక్యవేదిక ప్రతినిధులు

మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనం

ప్రజాశక్తి - అద్దంకి

ఏపీ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంగళారోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనుధర్మ శాస్త్ర ప్రతులను సోమవారం దహనం చేశారు. 1927 జనవరి 25న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనుషులను కులాల పేరుతో విభజించి అంటరానితనాన్ని, వివక్షతను ఎన్నో మూఢ నమ్మకాలను సృష్టించిన మనువాద మనుధర్మ శాస్త్రాన్ని ఆనాడు బొంబాయి నగర నడిరోడ్డుపై దహనం చేశారని, ఆ స్ఫూర్తితో ఐక్యవేదిక సభ్యులు మనువాదం నశించాలని, మానవతా వాదం వర్ధిల్లాలనే నినాదంతో మనోధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేసినట్లు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఐక్యవేదిక జాయింట్ సెక్రటరీ మంద జోసెఫ్, ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, అంబేద్కరిస్ట్ జ్యోతి డేవిడ్, మంచు హనుమంతరావు, జనరాజుపల్లి ప్రభాకరరావు, సిపిఐ కార్యదర్శి ప్రసాద్, దైవాలరావు అశోక్, ఓంకార్, హనుమంతరావు పాల్గొన్నారు.

క్రీస్తు సందేశం వినిస్తున్న పాస్టర్ పి రవిరాజ్

క్రీస్తు జననం లోకానికి శుభదినం

ప్రజాశక్తి - పంగులూరు

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సోమవారం క్రైస్తవులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జననం మానవుల పాప పరిహారంపై జరిగిందని, ఈ దినం ఎంతో పవిత్రమైందని ఈసీఐ చర్చి ఫాస్టర్ పి రవిరాజ్ అన్నారు. లోక కళ్యాణం కోసం, పాపుల రక్షణ కోసం ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించారని, శాంతి, సహనం, క్షమాభిక్ష ఆయన ఈ లోకానికి ఇచ్చిన సందేశమని అన్నారు. క్రైస్తవులు తోటి వారి పట్ల క్షమాగుణంతో జీవించాలని అన్నారు. పాటలతో, దేవుని వాక్యాలతో క్రిస్మస్ వేడుక జరిగింది. నూతన వస్త్రాలు ధరించి ఫలహారాలతో మహిళలు, పిల్లలు చర్చిలకు ఆనందంగా ప్రార్ధనల్లో పాల్గొన్నారు.

అద్దంకి : ప్రజలంతా శాంతి సహనంతో కుల, మతాలకు అతీతంగా ఐక్యంగా జీవించాలన్నదే జీసస్ మార్గమని వైసిపి ఇన్ఛార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ జీసస్ మార్గం ఆచరించాలని అన్నారు. కార్యక్రమంలో బివి కృష్ణారెడ్డి, కోట శ్రీనివాస్ కుమార్, జగన్మోహనరెడ్డి, ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీలు ఐక్యం కావాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు



మైనార్టీల సమావేశంలో ఫరూక్

ముస్లిం మైనార్టీలను గ్రామ స్థాయి నుండి ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ఫరూక్ షుబ్లీ అన్నారు. మండలంలోని సమితి సభ్యులను కలిసి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈపాటికే సమితి కుల, మతాలకతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ముస్లిం మైనార్టీల సమస్యలపై నిరంతరం సమితి పోరాడుతుందని పేర్కొన్నారు.

జీతం రాక.. పూట గడవక..

- 18 నెలలుగా వేతనాలు రాక పారిశుధ్య కార్మికుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

సంవత్సరానికి పైగా జీతాలు రాక పారిశుధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలో 18 నెలలుగా పారిశుద్ధ కార్మికులకు వేతనాలు రాకపోయినా విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులు ఎండ, వాన, చలిని లెక్క చేయకుండా నిత్యం పనిచేస్తూనే ఉన్నారు. ఇటీవల అధికార పార్టీ నాయకులు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణ

పంచాయతీలో పారిశుధ్య కార్మికుడు

లున్నాయి. మొదట్లో బ్యాంకు అకౌంట్లు వేసేవారని, తర్వాత అదీ లేదని కార్మికులు వాపోతున్నారు. పూటగడవని స్థితిలో ఉన్న కార్మికుల పరిస్థితి చూసి కొందరు వ్యక్తులు జాలి పడి.. కొన్ని నిత్యావసరాలను అందజేశారు. వీరికి నెలకి ఇచ్చే వేతనం రూ.ఆరు వేలు మాత్రమే. అది కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, స్థానిక మండల అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికుల వేతన బకాయిలు మొత్తం ఇప్పించాలని సిపిఎం మండల నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

అందని తాగునీటి బిల్లులు

అవస్థలు పడుతున్న ట్యాంకర్ల యజమానులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

జిల్లాలో వెనకబడ్డ మండలాల్లో పుల్లలచెరువు ఒకటి. వర్షాభావం తక్కువ. ఇక్కడ ప్రజలు జనవరి నుండి ఆగస్టు మాసం వరకు మంచినీటికి కటకటలాడుతుంటారు. ప్రజల మంచినీటి సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తోంది. పుల్లలచెరువు గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి మంచినీటి ట్యాంకర్ బిల్లులు రాలేదని ట్యాంకర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారికి, గ్రామ సర్పంచికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని చెబుతున్నారు. మండలాధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా తమ గోడు పట్టించుకోవడం లేదని చెప్పారు. గతంలో మూడు నెలలకు ఒకసారి, నాలుగు నెలలకు ఒకసారి మంచినీటి బిల్లులు వచ్చేవని, గత రెండు సంవత్సరాల నుండి బిల్లులు వస్తాయన్న ఆశతో అప్పులు చేసి మరీ మంచినీటిని తోలామని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు మంచినీటి బిల్లును విడుదల చేయాలని ట్యాంకర్ల యజమానులు కోరుతున్నారు.

మంచి నీటి ట్యాంకర్

ఒక్క బిల్లు కూడా రాలేదు..

సిరిగిరి రామసుబ్బయ్య, మంచినీటి ట్యాంకర్ యజమాని

బిల్లులు రాక అవస్థలు పడుతున్నాం వెంటనే ప్రభుత్వం బిల్లులు వెంటనే ఇవ్వాలి. నేను గత రెండు సంవత్సరాల నుండి మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని పుల్లలచెరువు గ్రామంలో సప్లై చేస్తున్నా. ఇంతవరకు ఒక్క బిల్లు కూడా రాలేదు.

జ్యోతి ప్రదాత డాక్టర్ ఎంవిఎల్

- జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భారీగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

జ్యోతి ప్రదాత, చీమకుర్తి కంటి డాక్టర్ ఎంవిఎల్ నరసింహారావు చిరస్మరణీయుడని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక డాక్టర్ జవహర్ నర్సింగ్ హోంలో డాక్టర్ నరసింహారావు 103వ జయంతి ఉత్సవాలు చీమకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభకు చీమకుర్తి లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జవహర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జ్యోతి ప్రదాత డాక్టర్ ఎంవిఎల్ నరసింహారావు కంటి వైద్యం ద్వారా చీమకుర్తికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని కొనియాడారు. చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ ఎంవిఎల్ జయంతి సందర్భంగా భారీస్థాయిలో సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు.డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ ఎంవిఎల్ నరసింహారావు చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న బూచేపల్లి

కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ చలువాది బదరీనారాయణ, నూనె వెంకట సుబ్రహ్మణ్యం, చీమకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నూనె హేమసుందరరావు, ఎస్ అంజిరెడ్డి, కోశాధికారి చలువాది పార్ధసారథి, కె.వడ్డికాసులు, ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి సుబ్బరామయ్య, నూనె అనుదీప్, నూనె వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, డాక్టర్ బి.శారద, పి.దేవదాసు, చల్లా శ్రీను పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

డాక్టర్ ఎంవిఎల్ నరసింహారావు జయంతి సంధర్భంగా చీమకుర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముగ్గురు పేద మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఒక పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేశారు. గిరిజన గురుకుల పాఠశాల కరెంటు సామాను కోసం రూ.15 వేలు అందజేశారు. చీమకుర్తి ఉర్దూ పాఠశాలకు వంటసామాను అందజేశారు. ఒక పేద వ్యక్తికి, పేద మహిళ ఇంటి నిర్మాణానికి ఇంటి పైకప్పు నిర్మాణానికి చెరి రూ.5 వేలు వంతున అందజేశారు. బొట్ల పాలెం పాఠశాలకు హ్యాండ్ మైక్ అందజేశారు. 50 మంది పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్రిస్‌మస్ సందర్భంగా 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కీర్తిశేషులు, రాష్ట్రస్థాయి కళాకారుని భార్యకు పెన్షన్ రూ.3 వేలు అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కుర్చీలు బహూకరించారు. రామతీర్థం గోశాలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ గుడికి రూ.10 వేలు అందజేశారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో క్లీనింగ్ గ్రాంటు అందజేశారు. ఒక పేద ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు అందజేశారు. ప్లాట్‌ఫారాల పనివారలకు లయన్స్ గొడుగులు అందజేశారు. కాన్సర్ బాధిత దంపతులకు రూ.3 వేలు అందజేశారు. ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలకు రూ.2 వేలు అందజేశారు. గుడిపూడివారిపాలెం, అంబేద్కర్ నగర్, చీమకుర్తి ఉన్నత పాఠశాల, నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లామల్లి ఉచిత ఆంగ్ల పాఠశాల, ఎస్‌ఎస్‌పి పాఠశాల, రామ్‌నగర్ పాఠశాల, గిరిజన గురుకుల పాఠశాలలకు స్పెషల్ టీచింగ్ గ్రాంటు రూ.4 వేల వంతున అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వాచ్‌మెన్ గ్రాంటు రూ.5 వేలు అందజేశారు.

నీరు లేక..వరి వేయక..

- 5700 ఎకరాలకు గానూ 370 ఎకరాల్లోనే సాగు
- ఎండిపోతున్న వరి నారుమళ్లు
- దిక్కుతోచని స్థితిలో రైతన్నలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

నీళ్ల లేక రైతులు వరి పంట వేయడం నిలిపేశారు. పొలాలన్నీ బీడుభూములుగా దర్శనమిస్తున్నాయి. ఎకరా కాదు అరెకరా కాదు పొలం మొత్తం ఎటు చూసినా అలాగే కనిపిస్తోంది. ఈ సంవత్సరం ఈ ప్రాంతంలో వరిని చాలా తక్కువగా వేశారు. శింగరాయకొండ మండలంలో ప్రధానంగా పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి, సోమరాజుపల్లి గ్రామాల్లో వరి పంట అధికంగా వేస్తుంటారు. ఈ ప్రాంతంలో 5700 ఎకరాల వరి పొలం ఉంది. వర్షాలు వస్తాయన్న నమ్మకంతో వరి పంట వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. విత్తనాలు వడ్లు తీసుకొచ్చుకొని నారుమడులు సిద్ధం చేసుకుని సిద్ధం చేసుకున్న సమయంలో తుఫాను అలా వచ్చి ఆశపెట్టి వర్షం పూర్తిస్థాయిలో కురవకుండా వెళ్లిపోవడంతో రైతులు నిరాశకు గురయ్యారు. డిసెంబర్ చివరివారంలో మంచు కూడా మొదలవడంతో వర్షాలపై రైతులకు ఆశలు పోయాయి. వరి పంట వేసుకుందామని నారుమళ్లు సిద్ధంగా ఉంచారు. నీరు లేక వరి నారు మడులూ నెర్రెలిచ్చిన పరిస్థితి పాకల గ్రామంలో కనిపిస్తోంది.

చుక్క నీరు లేని పివి ఛానల్ కాలువ

మరొక దారుణమైన పరిస్థితి ఏమిటంటే పాకలలో చెరువు కింద సుబ్బారెడ్డి అనే రైతు అర ఎకరా పొలంలో వరి నారుమడి వేశారు. తన పొలంలో వరి నాట్లు వేసుకోవడంతో పాటు మిగిలినది అమ్ముకుందామని అనుకున్న సమయంలో వర్షం లేకపోవడంతో నారుమడికి నీరు పెట్టలేక వదిలేశారు. అక్కడ పనిచేస్తున్న జెసిబితో ఆ ఊరి నారుమడిని మొత్తం తొలగించాల్సి వచ్చింది. ఇలాంటి దారుణమైన పరిస్థితి పాకల గ్రామంలో ఏ సంవత్సరం లేదని రైతులు చెబుతున్నారు. 5700 ఎకరాల్లో ఉన్న వరి పొలంలో ఈ సంవత్సరం కేవలం 370 ఎకరాల్లో మాత్రమే వరి పంట అక్కడక్కడా వేశారు. పూర్తిస్థాయిలో ఎక్కడా ఖాళీ లేకుండా ఉండే ఈ పొలాలు ఈ సంవత్సరం వర్షాలు లేక బీడులుగా మారిపోయాయి. శింగరాయకొండకు ప్రధాన నీటి వనరైన పాలేరు-బిట్రగుంట ఛానల్‌ను నాటి తెలుగుదేశం ప్రభుత్వం నుంచి నేటి వైసీపీ ప్రభుత్వం వరకు నిర్లక్ష్యం చేయడంతో ఈ పొలాలు బీడుగా మారటానికి ఒక కారణం. ప్రధానంగా శింగరాయకొండకి ఓ పక్క పాలేరు.. మరోపక్క మన్నేరు ఉన్నప్పటికీ చెక్‌డ్యామ్ లేక అరకొరగా కురిసిన వర్షాలకు నీరు సముద్రంలో కలిసిపోవడంతో నీరు లేని పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. ఇలా శింగరాయకొండ మండలంలోని వరి రైతు పరిస్థితి దారుణంగా ఉంది.

నీరు లేక బీడుగా మారుతున్న వరి నారుమడి

వరి నారును జేసీబీతో తొలగిస్తున్న వైనం